Kshetra Carnatic Classical & Kuchipudi Dance Classes
+91 9966200544

# కొండలలో నెలకొన్న

**రచయిత:** శ్రీ తాళ్లపాక అన్నమాచార్య
**రాగం:** హిందూలం
**తాళం:** ఆది తాళం
**క్రియలు:** 8

**పల్లవి:**
కొండలలో నెలకొన్న కోనేటి రాయడు వాడు |
కొండలంత వరములు గుప్పెడు వాడు ||

**చరణం-1:**
కుమ్మర దాసుడైన కురువరతనంబి |
ఇమ్మన్న వరములెల్ల ఇచ్చినవాడు ||
దొమ్ములు సేసిన యట్టి తొండమాన్ చక్కురవర్తి |
రమ్మన్న చోటికి వచ్చి నమ్మిన వాడు ||
|| కొండలలో ||

**చరణం-2:**
అచ్చపు వేడుకతోడ ననంతాళువారికి |
ముచ్చిలి వెట్టికి మన్ను మోసినవాడు ||
మచ్చిక దొలక తిరుమలనంబి తోడుత |
నిచ్చ నిచ్చ మాటలాడి నొచ్చినవాడు ||
|| కొండలలో ||

**చరణం-3:**
కంచిలోన నుండ దిరుకచ్చినంబి మీద గరు- |
ణించి తన యెడకు రప్పించిన వాడు ||
యెంచి ఎక్కుడైన వేంకటేశుడు మనలకు |
మంచివాడై కరుణ బాలించిన వాడు ||
|| కొండలలో ||